# జాలిలేని బ్రహ్మయ్య



గాఢనిద్రలో మున్న విశ్వం ఏదోపీడకలకు కాబోలు తక్కువ కళ్లు తెరిచాడు. పక్కలో జార విడిచిన పైటతో చిత్తుగా, మత్తుగా నిద్రలో అపర్ణ.

పైటను సరిచేసాడు ఆప్యాయతగా. భర్త స్పర్శకు అనుభూతి చెంది తనని తమకంగా వాటేసుకుంది. ఆ అనురాగానికి తన్మయుడై లాలనగా తలనిమిరి నొసటమీద ఓ ముద్దు అద్ది భారంగా అడుగులు వేసి శిథిలావస్థలోమున్న కిటికీని తెరిచాడు. చీకటి సరికొత్త కార్బన్ కాగితంలా ఉంది. తోటలో ఐదు కొబ్బరిచెట్లూ జడలువిరబోసుకున్న ఆడదయ్యాల్లా కనబడ్డావి. అంతలో నిశ్శబ్దాన్ని చీలించుకొని మదర్‌చర్చిలో ఠంగ్... ఠంగ్‌మని వరుసగా పన్నెండు గంటలు సమయాన్ని చాటావి. ఆ వెంటనే ఏవోసన్నగా గుర్తుకురాని కంఠాలు ధ్వని ప్రజర్విల్లింది. విశ్వం ఆశ్చర్యానికి ధనవంతుని డబ్బు ఆశలా అంతులేక చెవులు నిక్కరించాడు. విప్తపాటులోవే అధిక ఉచ్చారణంగా "హరిబోల్...బోలో హరీ...!" బెంగాలీ వాళ్లెవరో శవాన్ని అంతిమయాత్రకు సాగనంపుతున్నారు. విశ్వం ఒక్కసారిగా ఓగాడ్! ఆడో...మగో...అబ్బాయో...అమ్మాయో... ముసలో...ముసగో...ఛీఛ్...ఎవరైతేనేం...? అదృష్టవంతులు! ఈ వరకాలన్నింటిని జయించిన వ్యక్తి. ఈ భూమ్మీద నూకలు చెల్లి వెళ్లిపోతున్నాడు! అంతలో తనలా నేనుకూడా వెళ్లిపోతేనో? "–ఓ పిచ్చి ప్రశ్న?"

"ఛ! ఏమిటా వెధవ పిరికి ప్రశ్న నువ్వూనూ! దేశంలో డిగ్రీలు వరకు చదివి ఏకారణాంతరాలలోనో, తప్పనిసరి పరిస్థితులలోనో వివాహాలు చేసుకొని వరకయాత్ర అనుభవిస్తున్న లక్షల నిరుద్యోగులలో నువ్వూ ఒకడివి అన్న విషయం మరచిపోకు! నీ చదువుకి తగినటువంటి ఉద్యోగం ఏనాటికైనా వస్తుందన్న ఆశ ఆశయంతోనే అనురాగ దేవత కళ్లల్లో ఒత్తులు వేసుకొని మరీ ఆరోజుకోసం నిరీక్షిస్తుంది. నీతోపాటుగా అన్నీ అనుభవిస్తున్న త్యాగమూర్తి! ఆమె నిన్ను తల్లిలా లాలిస్తుంది!...గురువులా శిక్షణ ఇస్తుంది!... సెక్రటరీలా సలహాలందిస్తుంది!...అభిసారిక కన్నెలా ఆనందానిస్తుంది!...నీ సమస్యలుకి నువ్వు బలిఅయిపోతే నీ అనురాగమూర్తి, నీ సహధర్మచారిణి, నీ ఆరాధ్యదైవం ఏమైపోతుంది? అలాటి త్యాగమూర్తికి ద్రోహం తలపెట్టడం క్షమార్హం! నిన్ను ఉద్యోగం వరించేవరకూ నీ ట్యూషన్లు జీవితం నీకు వేడ్నీళ్లకు చన్నీళ్లు–"

గ్లానుడు మంచినీరు తృప్తిగా త్రాగి తిరిగి నిద్రకుపక్రమించాడు.

తొలిజాము నాలుగు సరికల్లా తననెవరో వెన్ను తట్టి లేపినట్లయి కళ్లు విప్పాడు.

లోగడ ఎన్నో ఆశలు పెట్టుకొని దిడైమండ్ కంపెనీలో క్లర్క్‌పోస్టు కోసం వ్రాసిన పరీక్ష విషయం, మూడునెలల నుండి బాకీపడిన ఇంటి అద్దె, మొదటిలో కుందనంబొమ్మలా ఉండే అపర్ణ తనని పీడిస్తున్న ఆర్థిక పరిస్థితుల కారణంగా జీవచ్ఛంలేని ప్రాణిలా తయారైన అపర్ణ ఆరోగ్యం విషయాలుతో మస్తిష్కంచిందర వందరగా తయారైంది. ఆలోచనలుకి అవధులు లేకపోయావి!

భళ్లున తెల్లవారింది.

—ఆరుపల్లి గోవిందరాజులు

పదిగంటలలో ప్రాంతంలో చేరిన పోస్టుకవరు కంపెనీలో వ్రాసిన పరీక్ష సానుభూతి ఫలితం ఉభయుల్నీ దహించివేసింది. విశ్వంకి భోరున ఏడ్వాలనిపించింది. అపర్ణ ఆ విషయాన్ని అతితేలికగా తీసుకొని ధైర్యాన్ని నూరిపోసింది. ఆమె ధైర్యం విశ్వంకి వేయి ఏనుగుల--బలాన్ని ప్రసాదించింది.

మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో విశ్వం పిల్లలకు ట్యూషన్లు చెప్పాలని బయలుదేరాడు.

దారిలో చిన్ననాటి స్నేహితుడు ఓ కోటీశ్వరుడి కొడుకు శ్రీనివాస్ తారసపడి కారు డ్రైవింగ్ ఆపు చేసి మాటలు సందర్భంలో తనకు వివాహం అయి ఆరేళ్లవరకూ సంతానం కలుగకపోతే డాక్టర్లు అన్ని పరీక్షలుచేసి ఈ జన్మలో తనకు తండ్రి అయే అదృష్టమే లేదని తేల్చి పెదవులు విరిచేసారని చెప్పాడు.

శ్రీనివాస్ దురదృష్టం విశ్వంని కుదించివేసింది.

ఆలోచనలుతో ఇల్లు చేరిన విశ్వంకి గేటు ముందు నిలబడివున్న ఆటోని చూసి దిగ్భ్రాంతి చెందాడు. ఈ వేలాఖరులో ఎవరబ్బా చుట్టాలు దిగబడ్డారు? తనని తానే ప్రశ్నించుకొంటూ నాలుగు అడుగులు ముందుకు వెళ్లాడు. ఎదురుగా కుక్కిమంచంలో అపర్ణ పడుకొని ఉన్నది. డొక్కుకుర్చీలో డాక్టరమ్మ ఏదోరాస్తున్నది. ఆమెకిరుప్రక్కల ఇరుగు పొరుగువారు. ఆదృశ్యాన్ని చూసి చలించిపోయాడు. మస్తిష్కం తెలియని విషయంతో మొద్దుబారిపోయింది. విషయం తెలుసుకోవాలన్న ఆరాటం ఎక్కువై కంగారుగా ప్రశ్నార్థకర ముఖకళవళికలుతో లోనికి వెళ్లాడు.

ఎవరో పరిహాసంగా "రావోయ్ అల్లుడూ...నువ్వు అమాంతంగా తండ్రివై పోయావు...స్వీట్లు కొట్టించు మరీ.. ." అన్నారు.

విశ్వం గుండెల్లో బాంబూ ప్రేలి నట్లయ్యింది.

డాక్టరమ్మ విశ్వంకి చీటినందించి 'అమ్మాయి చాలా వీక్‌గా వుంది. ఈ మందులు వాడుతూ రోజూ ఇంజక్షన్లు చేయించాలి!' చరచరా వెళ్లి ఆటోలో కూర్చుండిపోయింది.

విశ్వం "ఓగాడ్! నీకు నిజంగా జాలి లేదు. వివాహం అయిన సంవత్సరంకే నాకిటువంటి శిక్ష వేసావు. అదేదో ఆరు సంవత్సరాలు నుండి అహోరాత్రులూ పిల్లల కోసం పరితపించే శ్రీనివాస్‌లాటి కోటీశ్వరుడికి న్యాయం చేకూర్చినవాడివైతే ఎంతో సంతోషించేవాడిని!" అనుకూంటూనే అపర్ణను మరో పర్యాయం ఆనందంలో ముంచెత్తేసాడు. ◆

